దీవి సుబ్బారావు

# అడవి పాడింది

మొదలైన కథలు



దీవి సుబ్బారావు

# అడవి పాడింది

మొదలైన కథలు

ADAVI PADINDI stories by DEEVI SUBBARAO. Published in 2010. Printed at Vipla Computer Services, Hyderabad. Copies available with DEEVI SUBBARAO, Plot No. 143, Road No. 8, Vasavi Colony, Hyderabad - 500 035. Phone : 040-24035238 and all Popular book shops.

Rs. 60/-



# కృతజ్ఞతలు

ఇందులోని కథలు 'కథాదీవి' శీర్షికన ప్రచురించిన ఆంధ్రజ్యోతి నవ్య వీక్లి వారికి, ఆదివారం ఆంధ్రజ్యోతి వారికి, ఆదివారం వార్త వారికి, ఎన్.వి.వి. సత్యనారాయణగారికి, పోరంకి దక్షిణామూర్తిగారికి, గుడిపూడి సుబ్బారావుగారికి, తల్లావఝల శివాజిగారికి, నిజాం వెంకటేశంగారికి, తాళ్లపల్లి మురళీధరగౌడుగారికి, పున్నా కృష్ణమూర్తిగారికి.

# కథాక్రమం


| | | |
|---|---|---|
| 1. | అడవి పాడింది | 09 |
| 2. | సీతాకోక చిలుకలు | 12 |
| 3. | రసాభాస | 14 |
| 4. | కోకిల | 15 |
| 5. | పెద్దలమాట | 16 |
| 6. | పంతులుగారి పాఠం | 18 |
| 7. | అయ్యవారు | 20 |
| 8. | సౌందర్యోపాసన | 22 |
| 9. | మహానుభావుడు | 24 |
| 10. | పుణ్యాత్ముడు | 26 |
| 11. | అహో | 27 |
| 12. | భక్తి తాత్పర్యం | 29 |
| 13. | చేతి చలువ | 31 |
| 14. | పలుకుబడి | 32 |
| 15. | దూరదర్శనం | 33 |
| 16. | పసిహృదయం | 34 |
| 17. | గెలుపు | 35 |
| 18. | న్యాయం | 37 |
| 19. | పరిష్కారం | 39 |
| 20. | కడుపు తీపి | 41 |
| 21. | అదృష్టం | 44 |
| 22. | వృత్తి | 46 |
| 23. | ఇంటి స్థలం | 48 |
| 24. | దేవుడి పని | 51 |
| 25. | తేడా | 53 |
| 26. | తీర్పు | 55 |
| 27. | ఆశ్చర్యం | 57 |
| 28. | సుకృతం | 59 |
| 29. | జీవించే పద్ధతి | 61 |
| 30. | బాలాత్రిపుర సుందరి | 63 |

31. విధి 64
32. నిదర్శనం 65
33. దేవుడి మైల 67
34. శిక్ష 69
35. ఈ కాలం అమ్మాయిలు 71
36. ఆత్మాభిమానం 73
37. సందేహం 74
38. ఆమె భాగ్యం 75
39. ప్రారబ్ధం 76
40. సమాధానం 77
41. రోగ నిదానం 78
42. పాణినీయం 80
43. లోకరీతి 82
44. మాయ 83
45. ప్రథమగౌరవం 85
46. ఉవాచ 86
47. నష్టజాతకం 88
48. శవ సంస్కారం 89
49. అలవాటు 90
50. ఇలాంటివారు 91
51. అనుమానం 92
52. పచ్చటిచెట్టు 93
53. కక్ష సాధింపు 94
54. అభిమానధనుడు 96
55. నీటిగండం 98
56. తల్లి మనసు 100
57. బొండు మల్లెలు 101
58. కళ్యాణం 102
59. ఒక్కో కవిత్వం 103
60. తత్వం 105



# అడవి పాడింది

ఎక్కడో దూరంగా విసిరేసినట్లు జిల్లాలో ఓ మారుమూల ఓ చిన్న పల్లె వుంది. ఆ పల్లెకు దగ్గర్లో దట్టమైన అడవి వుంది. పల్లెకూ అడవికీ నడుమ ప్రభుత్వం వారి బంజరు భూమి కొంత వుంది. ఆ భూమిలో ఎప్పటినుండో వేప, మర్రి, తాడి, చింత, ఉసిరి, మామిడి – ఇల్లాంటి పది రకాల చెట్లు ఓ పాతిక దాకా ఉన్నవి. ఆ చెట్ల ఫలసాయం ఆ వూరి వాళ్ల పైపై అవసరాలకు సరిపోతున్నది.

ఆ మధ్య అటవీశాఖ వారి కన్ను ఆ చెట్ల మీద పడింది. అడవిని పెంచటానికి వారు వేసుకొన్న ప్రణాళికకు ఆ చెట్లు అడ్డంగా కనపడ్డవి. వాటిని నరకటానికి యంత్రాలు పట్టుకొచ్చారు. నేలను చదును చేసి అక్కడ యూకలిప్టస్ మొక్కలు నాటుతారట.

పల్లె జనానికి ఇది తెలిసి పొలోమంటూ వెళ్లి అధికారుల కాళ్లమీద పడ్డారు. చెట్లు వాళ్ళకు ఎంతగా జీవనాధారమైనదీ, ఆ చెట్లను వాళ్లు ఎంత

ప్రాణప్రదంగా చూసుకుంటున్నదీ, చెప్పుకున్నారు. అట్లాంటి వాటిని నరకవద్దని ప్రాధేయపడ్డారు. ఆ అధికారులు వీళ్ల మాటలు వినలేదు. అలాంటప్పుడు ఆ బక్కజనం ఏం చెయ్యగలరు?

అందరూ ఏకమై ఆ యంత్రాలకు అడ్డం పడుకున్నారు. అప్పుడు అధికారులకు ఏం చెయ్యాలో తోచక జిల్లా యంత్రాంగానికి విషయం తెలియజేశారు. వెంటనే పోలీసు పటాలం దిగింది. వాళ్లు చెప్పినా జనం విన్లేదు. అలాగే అడ్డం పడుకున్నారు. పోలీసులు ఇక లాభంలేదని లాఠీలకు పని చెప్పారు. గాల్లోకి తుపాకులు పేల్చారు. ఊరి వాళ్లందరినీ అరెస్టు చేశారు. హైదరాబాదు తీసుకెళ్లి చంచల్‌గూడా జైల్లో పెట్టారు.

ఈ లోపు విషయం పైకి పొక్కి పత్రికల్లో వచ్చింది. ఎప్పటినుండో ఉన్న చెట్లు కొట్టి కొత్త వాటిని నాటవలసిన అవసరం ఏమొచ్చిందని అందరూ ప్రశ్నించటం మొదలు పెట్టారు. ఇదేదో విడ్డూరంగా ఉందని కొన్ని పత్రికలు సంపాదకీయాలు రాశాయి. చినికి చినికి గాలివాన అయినట్లు చివరికి పర్యావరణపరిరక్షకులు, మానవహక్కుల సంఘాలవాళ్లు ఇందులో తల దూర్చారు. కోర్టులో కేసువేసి జైల్లోని జనాన్ని బెయిలు మీద విడిపించారు.

అట్లా విడిపించిన జనాన్ని పర్యావరణ పరిరక్షకులు, మానవ హక్కుల సంఘాల వాళ్లు వూరికే పోనివ్వలేదు.

వాళ్లతో ప్రెస్‌క్లబ్‌లో మీటింగ్ పెట్టారు. వారి వూళ్లో ఉన్న చెట్లు వారికెట్లా ప్రాణాధారమయ్యాయో, వాళ్లు వాటిని ఎట్లా సాకుకుంటూ వస్తున్నారో, పోలీసులను వాళ్లు ఎట్లా ఎదుర్కొన్నారో అన్నింటినీ వివరంగా చెప్పవలసిందిగా కోరారు.

ఊరి వాళ్లెప్పుడైనా హైదరాబాదులో ప్రెస్‌క్లబ్బుల్లో మీటింగులు పెట్టారా? పత్రికా విలేఖరులు అడిగిన ప్రశ్నలకు తెలివిగా సమాధానాలు చెప్పారా? ఏవీ లేదే! మరి వారెట్లా మాట్టాడతారు? ఏం మాట్లాడుతారు?



ఏం సమాధానం చెబుతారు? వాళ్ల కంఠం పట్టుకుపోయింది. నోట మాట రాలేదు. ముక్కుల్లో గాలి బిగుసుకుపోయింది. కళ్లల్లో నీళ్లు తిరిగాయి. అలాంటి పరిస్థితిలో వాళ్లకు తెలియకుండా ఒక అద్భుతం జరిగింది.

వేసిన అడ్డుకట్టను ఒక్కతోపు తోసి ముందుకు వెళ్లిన నీటి ఉరవడిలా, రాతినేలలోంచి పైకి చిమ్ముకొచ్చిన జలధారలా, తల్లి గర్భంలోంచి బహుకష్టంగా బైటపడ్డ పిండంలా, దట్టంగా కమ్మిన చీకట్లోంచి ఒక్క ఉదుటున గెంతి పైకి వచ్చిన ఉదయభానుడిలా వాళ్ల కంఠముడి ఒక్కసారిగా విచ్చుకున్నది. జలజలపారే సెలయేటి నీటి శబ్దంలా, భూమ్మీదపడ్డ శిశువు మొదటి కేకలా, భళ్లున తెల్లారిన ఉదయపు కాంతిలో పక్షుల కిలకిలారావంలా వాళ్ల గొంతుల్లోంచి పాట పెగుల్చుకొని వచ్చింది. వాళ్ల వూరి కథ, అటవీ శాఖవారి కథ, పోలీసుల కథ, జైలు కథ, అందులోంచి బయటపడ్డ కథ పాట రూపంలో వాళ్లలోంచి బైటకు వచ్చి పరవళ్లు తొక్కింది.

అట్లా వాళ్లు ఇరవై ముప్పై మంది తలగుడ్డలు చుట్టుకొని వేదికమీద చిందులు వేస్తూ జానపద వీరగాథ, తమ విషాదగాథ గంటసేపు వినిపించారు.

ఆ సమయంలో వాళ్లు చేతులాడిస్తుంటే కొమ్మలు కదలాడినట్లు, వాళ్లు పాడుతుంటే గాలికి చెట్ల కొమ్మలు ఊగి శబ్దం వచ్చినట్లు, అక్కడో చిన్న అడవి మొలిచినట్లు అనిపించింది.

# సీతాకోక చిలుక

అడవిలో అదో చిన్న లోయ. ఆ లోయలో అంగుళంమేర ఖాళీ లేకుండా ఒత్తుగా పరుచుకున్న వేలకు వేల పూలు. ఎన్ని రంగులో! ఎంత అందమో!

ఆ సమయంలో అటుగా వచ్చిన పిల్ల తెమ్మెర ఒకటి తుంటరి తనంతో ఓ పూవు మీద అలా చేయి ఆనించింది. నిద్రలో ఉలిక్కిపడ్డట్టు ఆ పూవు గభాలున లేచింది. ఒక్కటి లేవటంతోటే అన్నింటిలో కదలిక వచ్చి అన్నీ ఒక్కసారి పైకి లేచినవి. అవి పూలు కాదు నిజానికి. అలా అనిపించిన సీతాకోక చిలుకలు. రెక్కలు కిందికి మీదికి ఆడిస్తూ గాలిలో ఎగురుతున్నవి.

అక్కడనే ఓ చెట్టు మీద పెద్ద కొండముచ్చు కూర్చుని వున్నది. అది చూసింది. ఎగిరే సీతాకోక చిలుకల్ని ఒడిసి పట్టుకుందామనుకుంది. ఒక చేత్తో పై కొమ్మను గట్టిగా పట్టుకొని రెండో చేతిని వదులుగా కిందికి జార్చి ఊపింది. ఒక్కటీ పిడికిట్లో చిక్కలేదు గానీ, దాని వంటినిండా గుబురుగా, పొడుగ్గా వున్న వెంట్రుకల్లో కొన్ని చిక్కుకున్నవి.



అప్పుడా కోతి నక్షత్రాలతో నిండిన నీలాకాశంలా, వజ్రాలతో చేసిన స్వర్ణాభరణంలా, బొండుమల్లెలు పూచిన పూపొదలా, యుద్ధరంగంలో ఈకల బాణాలు గుచ్చుకొన్న బంటులా, కొంగలు వాలిన చెట్టులా, పిల్లలు ఎగరేసిన గాలిపటంలా, పైనుండి జారిపడి కొమ్మల్లో చిక్కుకొన్న ఇంద్రధనుస్సు ముక్కలా రకరకాల రంగులతో విచిత్రంగా భాసించింది.

# రసాభాస

అతడు అడవికి కొత్త. భావకుడు. సన్నటి దారిలో పడి నడుస్తున్నాడు. చుట్టూ అడవి గొప్ప అందం కనబరుస్తోంది. దట్టంగా అల్లుకున్న తీగెలు, ఆకాశాన్నంటిన చెట్లు, పారుతున్న సెలయేర్లు– వీటన్నింటితో అతడు పరవశించి పోతున్నాడు.

అంతలో మధురమైన స్వరం. ఏదో పిట్ట ఎదురుగా వున్న కొమ్మ మీంచి  కూస్తోంది. ఉండి వుండి వీనుల విందు చేస్తోంది.

అప్రయత్నంగా ఉబికి వచ్చింది అతడి నోట, "ఎంత బాగుందో" అని.

ముందు నడుస్తున్న, దారి చూపేందుకు తోడు తెచ్చుకున్న పక్క గూడెం కుర్రాడు అందుకొని అన్నాడు, "అవును, ఎంత రుచిగా వుంటుందో".



# కోకిల

చుట్టపు చూపుగా వచ్చింది ఆమె వాళ్లింటికి. వచ్చినామెను వాళ్లు కాలు కింద పెట్టనివ్వడం లేదు.

ఓ రోజు ఉదయం పాలేరు బుట్టలో కప్పెట్టి నాలుగు పిట్టలు పట్టుకొచ్చాడు. అవి నాలుగు, నాలుగు కోయిలలు. 'వాటి మెడ నులిమి, ఈకలు తీసి, నూనెలో వేయించి కూర చేస్తే వాటి రుచి వేరే చెప్పాలా', అని వూరిస్తూ వాటిని ఆమె కోసమే ప్రత్యేకంగా అడవి నుంచి తెప్పించామని గృహస్తు గొప్పగా వివరించి చెబుతున్నాడు.

అది వింటున్న ఆమెకు తన గొంతు ఎవరో గట్టిగా పట్టుకొని నులుముతున్నట్లు అనిపించి బాధతో విలవిల్లాడిపోయింది. దుఃఖం ఆపుకోలేక భోరున ఏడ్చేసింది.

ఆమే, గానకోకిల!

# పెద్దల మాట

నలుగురు కలిసి జీపులో వెళ్తున్నారు. దార్లో ఓ రైతు ఆపమన్నట్లుగా చేయి ఊపితే ఆపి ఎక్కించుకున్నారు. పక్కవూరే అతడిది. కాసేపట్లో మాటలు కలిసినవి.

నలుగుర్లో ఒకతనికి మోచేయి దగ్గర చీరుకుపోయి వుంది. ఎందుకు అలా అయిందని రైతు అడిగితే రేకు గీసుకుపోయిందని చెప్పారు. జీపు ఆపించి ఒక్కడే పదడుగుల దూరం వెళ్లి డొంకలో మొలిచిన మొక్క ఆకులు నాలుగు తుంపి పట్టుకొచ్చాడు. చేత్తో బాగా నలిపి చీరుకుపోయిన చోట వేసి కట్టుకట్టాడు. రెండు రోజుల్లో తగ్గిపోతుందన్నాడు. అది ఏమి ఆకు అని అడిగితే గాయపాకు అని చెప్పాడు. గాయానికి అంతకు మించిన వైద్యం లేదని భరోసా ఇచ్చాడు.

కొంతదూరం పోయాక రెక్కల పురుగుల గుంపు ఒకటి జీపుకు అడ్డంగా తూర్పునుండి పడమరకు ఎగురుతూ పోయింది. రైతు అన్నాడు. "అరగంటలో



వర్షం వస్తుంది", అని. అన్నట్లుగానే ఎక్కడినుండో మేఘాలు కమ్ముకొచ్చాయి. భూమి, ఆకాశం ఏకం చేస్తూ కుంభవృష్టి కురిసింది.

జీపులో వున్న నలుగుగురు గ్రామాల్ని ఎలా బాగు చెయ్యాలో ప్రభుత్వానికి సలహాలు ఇవ్వటానికి నియమితులైన పెద్ద ఉద్యోగులు. వాళ్లకి ఆశ్చర్యం, రెక్కల పురుగులకి, వానకి సంబంధం ఏమిటని.

దార్లో రైతు వాళ్లకి ఇంకొన్ని వివరాలు చెప్పాడు. చీమలు నెత్తిన గుడ్లు పెట్టుకొని వరసగా కదిలి ఎక్కడికో పోతుంటే, పదిహేను రోజుల్లో పెద్దవర్షం వస్తుందట. దిగుడు బావి లోతట్టు వొరలో ఏ పక్షి అయినా వచ్చి గూడు కడితే, ఆర్నెల్ల దాకా అసలు వర్షం చుక్క రాలదట.

ఇంకా తెలియాలంటే పల్లెటూళ్లలో కోయగూడేల్లో పెద్దల్ని అడగండి, ఇలాంటివి ఎన్నో వాళ్లకి కొట్టిన పిండి అని చెప్పి, తన వూరు మొగదల దిగిపోయాడు.

**End of Preview.**

**Rest of the book can be read @**

**http://kinige.com/kbook.php?id=941**

* * *

**Read other books of Deevi Subbarao @**

**http://kinige.com/kbrowse.php?via=author&id=314**